జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

మంగళవారం 11,ఫిబ్రవరి, 2025 www.prajajyothinews.com పేజీలు : 8

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



**హసన్ పర్తి, ఫిబ్రవరి -10(ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీ కి చెందిన చిట్టి వీరాసేన రెడ్డి తల్లి చిట్టి అన్నమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు,డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రుద్రోజు మాణింద్ర నాథ్, కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# మూడు శాఖల ములాఖత్..?

**నేను చూసి చూడనట్టు ఉంటా...!నేను రిజిస్ట్రేషన్ చేస్తా...!నేను బిల్డింగ్ పర్మిషన్ ఇస్తా...!**

- ఇరిగేషన్..రెవెన్యూ..మున్సిపాలిటీ.. శాఖలపనితీరు ఇదేనా..?
- ఫిర్యాదు వస్తే నా శాఖ పరిధి కాదు అంటు దాటి వేస్తున్న వైనం...
- అక్రమ నిర్మాణాలతో ప్రభుత్వ భూములు నాళాలు మటుమాయం
- ఈ మూడు శాఖల అధికారులు విధుల్లో ఉన్నారా...విశ్రాంతిలో ఉన్నారా...?

నర్సంపేట/ప్రజాజ్యోతి

నర్సంపేట పట్టణంలో ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపాలిటీ శాఖల పనితీరు విస్మయానికి గురి చేస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే ఇరిగేషన్ శాఖల అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తుంటే నర్సంపేట పట్టణలో ఏటా వర్షాకాలంలో నాలాలు, వాగులు ఉప్పొంగి కాలనీలు ముంపునకు గురవుతున్నాయి. విపరీతమైన ఆస్తినష్టంతో పాటు, వరద నీటితో ప్రజలు నానాపాట్లు పడుతున్నారు. జల వనరులను కబ్జా చేసి, అందులోనే నివాసాలను ఏర్పరచుకోవడాన్ని ఆదిలోనే నిలువరించాల్సిన..

## ఎరుపెక్కిన ఎనుమాముల మార్కెట్

- మార్కెట్టుకు పోటెత్తిన మిర్చి
- రెండు రోజుల సెలవు తో అధికంగా తరలిన మిర్చి
- గిట్టుబాటు ధర కోసం రైతుల ఆర్థాటం



**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):** వరంగల్ ఏనుమాముల మార్కెట్ ఎరుపెక్కింది. ఏసియా లోనే అతి పెద్ద వ్యవసాయ మార్కెట్ కావటంతో పెద్ద మొత్తంలో రైతులు పండించిన పంటలు మార్కెట్టుకు తరులుతున్నాయి. రెండు రోజుల సెలవు అనంతరం సోమవారం మార్కెట్ కు ఎర్ర బంగారం ( మిర్చి ) తో పోటెత్తింది. సుమారుగా 45000 వేల మిర్చి బస్తాలను రైతులు వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చింది.

## కేజీబీవీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

### – జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10, ప్రజా జ్యోతి :** కేజీబీవీ లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం పరిధిలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, పాఠశాల మైదానం, వంటగది, స్టోర్ రూమ్, మెడికల్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. వాటి గురించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వివిధ తరగతుల విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. పాఠశాలలో ఉన్న సదుపాయాలు, సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థినులతో సిలబస్ పూర్తయిందా, ఎలా చదువుతున్నారని కలెక్టర్ అడిగారు. కలెక్టర్ విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని, ఫలితాల్లో ఉత్తమంగా రాణించాలని ఆకాంక్షించారు. మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలో రూ. 7.50 లక్షలతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించినట్లు పేర్కొన్నారు. అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయని, తుది దశకు చేరుకున్న పనులను పరిశీలించినట్లు చెప్పారు. ఎంపీ ల్యాడ్స్ నుండి మంజూరైన నిధులతో విద్యుత్తు, హైమాస్ట్ లైట్లు, తదితర వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ నుండి రూ. 25 లక్షలతో అప్రోచ్ రోడ్డు మంజూరు చేసినట్లు తెలిపారు. కేజీబీవీ లోని ల్యాబ్స్, లైబ్రరీ, స్పోర్ట్స్, ఇతర మౌలిక వసతులను పరిశీలించినట్లు చెప్పారు. అదనంగా కావలసిన అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం నుండి వచ్చిన నిధులతో చేపట్టనున్నట్లు తెలిపారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా

## కేజీబీవీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

లేదా అని పరిశీలించినట్లు తెలిపారు. విద్యార్థినిలకు అందిస్తున్న భోజనం బాగుందని పేర్కొన్నారు. పాఠశాలలో మరిన్ని మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలను సిద్ధం చేసినట్లయితే నిధులు మంజూరు చేసి మౌలిక వసతులు, ఇతర అభివృద్ధి పనులను చేయించనున్నట్లు పేర్కొన్నారు. రెగ్యులర్ గా మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు వచ్చిన హెల్త్ కార్డులను పరిశీలించి వైద్య పరీక్షలను నిర్వహించడం తోపాటు మందులను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, పాఠశాల విద్యా కమిటీ ఛైర్పర్సన్ పవిత్ర, తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ఎంఈఓ రాందన్, కేజీబీవీ ప్రత్యేక అధికారి మాధవి, కోఆర్డినేటర్ సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎరుపెక్కిన ఎనుమాముల మార్కెట్

అప్పులు చేసి, కష్టపడి మిర్చి పంట పండించిన రైతులకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. పసుపు బోర్డు తరహాలోనే ప్రత్యేక మిర్చి బోర్డును ఏర్పాటు చేస్తే రైతులకు మద్దతు ధర దక్కే అవకాశం ఉంటుంది. ఈ ఏడాది మిర్చి కి పెట్టుబడులు బాగా పెరిగి పోగా.. దిగుబడులు తగ్గాయి. బహిరంగ మార్కెట్ లో పంటకు ధర పెట్టకుండా రైతులను వ్యాపారులు మోసం చేస్తున్నారు. కేంద్రం కనీస మద్దతు ధర చట్టాన్ని అమలు చేసి మార్క్ ఫెడ్, నాఫెడ్ ద్వారా మిర్చిని కొనుగోలు చేయాలి. లాట్లకు మాత్రమే పెడుతున్నారు. సగటు ధరరూ.12 వేల కంటే తక్కువగానే నమోదవుతోంది. రైతుల అవ సరాల దృష్ట్యా రూ.10 వేలకు అమ్ముకుంటున్నారు. కొన్నేండ్ల కింద ఖమ్మం జిల్లాలో 1.35 లక్షల ఎకరా ల్లో మిర్చి సాగు అయ్యేంది. ఈ ఏడాది దాదాపు 90 వేల ఎకరాల్లోనే పంట వేశారు. సీజన్ ప్రారంభంలో ఎక్కువగా కురిసిన వర్షాలతో తోటలు దెబ్బతిన్నా యి. ఒకటికి రెండు సార్లు మొక్కలు నాటుకోవాల్సి రావడంతో, పెట్టుబడి ఖర్చులు భారీగా పెరిగాయి. ఎరువులు, పురుగు మందులకు ఒక్కోరైతు రూ. లక్షల్లో ఖర్చు పెట్టారు. ఇంత చేసినా దిగుబడి మాత్రం అంతంతమాత్రమే వచ్చింది. ఎకరానికి 25 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే మిర్చి తోటలు, ఈ ఏడాది 15 క్వింటాళ్లు కూడా రాలేదు. దీంతో దిగుబడి లేకపోవ డంతో రైతుకు కన్నీళ్లేదిక్కయ్యాయి.

**వాణిజ్య పంట అయినా బోర్డు లేకపోగా ..**

వాణిజ్య పంటలైన పొగాకు కు టొబాకో బోర్డు ఉంది. ఆయిల్ పామ్ ధర పతనం కాకుండా, రైతులను ప్రోత్సహించడాన్ని ఆయిల్ ఫెడ్ పర్యవేక్షణ చేస్తుంది. పత్తిని కొనుగోలు చేసేందుకు కాటన్ కార్పోర్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ఉన్నట్టే. మిర్చికి కూడా ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. మార్క్ ఫెడ్ ద్వారా కందులు, మొక్కజొన్నలు, పెసల పంటలను కొంటున్నట్టు గానే కూడా మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని పేర్కొంటున్నారు.

## నాణ్యమైన డయాలిసిస్ సేవలు మరింత చేరువలో..




**దామెర, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):** అపోలో హెల్త్ అండ్ లైఫ్స్టైల్ లిమిటెడ్కు అనుబం ధంగా ఉన్న అపోలో డయాలసిస్ క్లినిక్స్ తన కొత్త డయాలిసిస్ కేంద్రాన్ని అపోలో రీచ్ ఎన్ ఎస్ ఆర్ హాస్పిటల్, వరంగల్ లో సోమ వారం ప్రారంభించింది. మూత్రపిండ సమస్యలు (కిడ్నీ సమస్యలు) ఎదుర్కొంటున్న రోగులకు అత్యుత్తమ డయాలిసిస్ వైద్య సేవలు అందించడం, అధునాతన సాంకేతికతతో నిర్మించబడిన ఈ సెంటర్లో అనుభవజ్ఞులైన నెఫ్రోలజిస్టులు (కిడ్నీ నిపుణులు), ప్రత్యేక శిక్షణ పొందిన డయాలిసిస్ సాంకేతిక నిపుణులు అందుబాటులో ఉంటారు. రోగులు ఇకపై ఆరోగ్యశ్రీ, ఇతర ప్రధాన వైద్య బీమా పథకాల ద్వారా డయాలిసిస్ సేవలను పొందవచ్చు, ఇది రోగుల కోసం ఆర్థికంగా సులభతరం చేస్తుంది. ప్రపంచస్థాయి వైద్య సేవలను సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో కల్పించడం అపోలో డయాలిసిస్ క్లినిక్ ప్రారంభించడం జరిగిందన్నారు. డా. నిర్మల్ పాపయ్య ఎం.డి., డీఎమ్ సీనియర్ నెఫ్రోలజిస్ట్ మాట్లాడుతూ.. డయాలిసిస్ చికిత్సలో వేగం, సమగ్రత ఎంతో అవసరం అని, మూత్రపిండ సంబంధిత వ్యాధులను సమయానికి గుర్తించి చికిత్స చేయడం ద్వారా రోగుల జీవన ప్రమాణాలను మెరుగుపరవచ్చు. ఈ డయాలిసిస్ సెంటర్ ఆధునిక పద్ధతులతో కూడిన చికిత్సలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు. అపోలో డయాలసిస్ క్లినిక్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఏం. సుధాకర్ రావు మాట్లాడుతూ.. అధునాతనమైన డయాలిసిస్ క్లీనిక్ ద్వారా అనేకమంది కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉన్నతమైన డయాలిసిస్ సేవలను అందించటం జరుగుతుందని, ఇక్కడ ప్రభుత్వ ప్రైవేట్ బీమా పథకాల సహకారంతో సేవలను అందించడం ద్వారా, ప్రతి డయాలిసిస్ రోగి తగిన చికిత్స పొందేలా చేయడమే మా లక్ష్యం అన్నారు. భవిష్యత్తులో అపోలో డయాలసిస్ క్లినిక్లు నగరాలకు మాత్రమే పరిమితం కాకుండా జిల్లాలకు మండలాల స్థాయికి కూడా విస్తరిస్తూ మెరుగైన వైద్య సేవలను అందించటానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాము అని, అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానం తో అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది సహకారంతో ప్రపంచస్థాయి డయాలిసిస్ సేవలను ప్రతి రోగికి అందేలా, కిడ్నీ వ్యాధులపై ప్రజలకు అవగాహనకల్పిం చేందుకు ప్రయత్నిస్తున్నాం అన్నారు. ఎన్ ఎస్ ఆర్ గ్రూప్ ఛైర్మెన్ ఎన్. సంపత్ రావు మాట్లాడుతూ.. మా హాస్పిటల్ లో అపోలో డయాలిసిస్ క్లినిక్ ను ఏర్పాటు చేయడం గర్వించదగిన విషయం, అధునాతన కిడ్నీ చికిత్సను అందించడంలో భాగస్వామ్యం కావడం మాకు ఆనందంగా ఉంది అన్నారు. మేము మరిన్ని రోగులకు ఈ సేవలను అందించడానికి కృషి చేస్తాము అని తెలిపారు.

# మూడు శాఖలు ములఖత్...?

**నర్సంపేట/ప్రజాజ్యోతి :** నర్సంపేట పట్టణంలో ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపాలిటీ శాఖల పనితీరు విస్మయానికి గురి చేస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే ఇరిగేషన్ శాఖల అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తుంటే నర్సంపేట పట్టణలో ఏటా వర్షాకాలంలో నాలాలు, వాగులు ఉప్పొంగి కాలనీలు ముంపునకు గురవుతున్నాయి. విపరీతమైన ఆస్తినష్టంతో పాటు, వరద నీటితో ప్రజలు నానాపాట్లు పడుతున్నారు. జల వనరులను కబ్జా చేసి, అందులోనే నివాసాలను ఏర్పరచుకోవడాన్ని ఆదిలోనే నిలువరించాల్సిన అధికారులు అటు వైపు చూడకపోవడం, నిర్లిప్తంగా వ్యవహరించడం వల్ల కాలువలు, నాలాలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. కొన్ని చోట్ల నాలాలను నామరూపాల్లేకుండా పూడ్చివేసి ఇళ్లను, గృహాలను ఏర్పాటు చేస్తున్నా.. అధికారులు కళ్లకు కాసుల గంతలు కట్టుకుంటున్నారు. మరో వైపు డీటీసీపీ, నాలా అనుమతులు లేకుండానే ప్రభుత్వ భూములు, రిజిస్ట్రేషన్లకు గురవుతున్నాయి.పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన సామాన్యులు నిలువునా మునుగుతున్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లోనూ..నర్సంపేట ప్రధాన పట్టణాలైన ప్రధాన రహదారి లో భూ దందా యథేచ్ఛగా సాగుతోంది. సహజసిద్ధంగా ప్రవహించే వరద కాలువలు, నాలాలు ప్లాట్లుగా రూపాంతరం చెందుతున్నాయి. ఏకంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేకుండానే వెంచర్లు వేస్తున్నారు. నూతనంగా నిర్మిస్తున్న ఎకరాల ఇనాం భూముల్లో వెంచర్లు వేసినా.. రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఈ ప్రాంతం పూర్తిగా ఏజెన్సీ అయినా బాండ్ పేపర్ల మీద రాసుకుంటూ ప్లాట్లను విక్రయిస్తున్నారు. ఫలితంగా ఇవేమీ తెలియని పైసా పైసా కూడబెట్టి స్థలాలను కొనుగోలు చేసిన సామాన్యులు పలు వివాదాల్లో చిక్కుకుంటున్నారు.

**మేమేం తక్కువ కాదు అంటూ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు**

నాళాలకు, ప్రభుత్వ భూములకు, అక్రమ వెంచర్లకు హిస్టారీతిన పర్మిషన్ ఇస్తున్నారంటూ విమర్శలు వెలువేస్తున్నాయి.నర్సంపేట మున్సిపాలిటీలోని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు భవనాల నిర్మాణంలో నిబంధనలు పాటించడంలోవిఫలమవుతున్నారు.తెలంగాణ మునిసిపాలిటీల చట్టం, 2019 నిబంధనల ప్రకారం, వాణిజ్య సంస్థలు ప్లాట్ యొక్క మొత్తం విస్తీర్ణంలో 3 మీటర్లు లేదా 5 శాతం ముందు వైపుకు వెనుకబడి ఉండాలి. సెట్బ్యాక్ యొక్క పొడవు 3 మీటర్లు లేదా ప్లాట్ యొక్క మొత్తం వైశాల్యంలో 5 శాతం, ఏది ఎక్కువగా ఉంటే అది భవనం యొక్క ఎడమ, కుడి మరియు వెనుక వైపులా ఉంటుంది. ప్లాట్ యొక్క వైశాల్యాన్ని బట్టి ఎదురుదెబ్బలకు సంబంధించిన నిబంధనలు మారుతూ ఉంటాయి.

ఉదాహరణకు, ఒక ప్లాట్ విస్తీర్ణం 100 చదరపు గజాల కంటే ఎక్కువగా ఉంటే, భవనం లేదా ఇల్లు తప్పనిసరిగా 3 మీటర్ల వెనుకబడి ఉండాలి. ప్లాట్ విస్తీర్ణం 500 చదరపు గజాల కంటే ఎక్కువగా ఉంటే 7 మీటర్లు వెనుకకు వస్తాయి. వాణిజ్య సంస్థలు ప్లాట్ యొక్క మొత్తం విస్తీర్ణంలో 20 శాతం స్థలాన్ని పార్కింగ్ కోసం వదిలివేస్తాయి, అయితే ఆసుపత్రులు తప్పనిసరిగా పార్కింగ్ కోసం 10 శాతం స్థలాన్ని కేటాయించాలి.అయితే ఈ నిబంధనలు కాగితాలకే పరిమితమయ్యాయి. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు లంచాలు స్వీకరించి ఎక్కువగా తలొగ్గి కొత్త భవనాలకు అనుమతులు ఇస్తున్నారు ప్రజల ఆరోపిస్తున్నారు. పట్టణంలో ఎంతో విలువైన ప్రభుత్వ భూములు, నాళాలు, ఆక్రమాణానికి గురవుతున్నా కానీ కబ్జాదారులకు, అక్రమ కట్టడాదారులకు వెనుకనే ఉంటూ పర్మిషన్లు ఇస్తూ ప్రభుత్వ భూములు అన్యక్రాంతం అవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో చాలా గ్రామాలు విలీనం అవుతున్నప్పటికీ రాజపేట, మాదన్నపేట రోడ్డు, చుట్టుపక్కల ఎక్కడ చూసినా 40 నుండి 50 శాతం ప్రభుత్వ భూములు, ట్రైబల్ పరిధిలో ఉన్నాయని వినికిడి అట్టి భూముల్లో ఎక్కడ చూసినా గాని అక్రమ నిర్మాణాలు, అక్రమ రిజిస్ట్రేషన్లు గోకల్లుగా పుట్టుకొస్తున్నాయి. అట్టి అక్రమాలపై మూడు శాఖల అధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదని అసలు నర్సంపేటలో ఈ మూడు శాఖల అధికారులు విధులు నిర్వర్తిస్తున్నారా లేక విశ్రాంతి తీసుకుంటు వేతనాలు పొందుతున్నారా అని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా మూడు శాఖల అధికారులు నిద్ర నుంచి మేలుకొని అట్టి అక్రమాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

## షెడ్యూల్ తెగలల్లో రిజర్వేషన్ వర్గీకరణ చేయాలి (కమిషన్ ఏర్పాటు చేయాలి)
## ఎస్టీ వర్గీకరణకై వరంగల్ కేంద్రంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయాలి

**ప్రజాజ్యోతి :** ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి (కేంద్ర ప్రభుత్వం చేస్తున్న) ఆదివాసి పరివర్తన యాత్ర – ఇంద్రవెల్లి నుండి భద్రాచలం వరకు ఫిబ్రవరి 24 2025 న గూడూరులో ఆదివాసి మహిళా సంఘం సభను జరపాలి.మార్చి 8 న ఏటూరు నగరం లో జరపాలి.ఏపీ(ఆంధ్రప్రదేశ్ )మన్యంలో ఆదివాసి ఐక్య వేదిక బందుకు సంపూర్ణ మద్దతు.
తెలంగాణలో గుత్తి కోయ/ గుట్టకోయలను ఎస్టీలుగా గుర్తించాలి. ఆదివాసి మహిళా సంఘం, ఆదివాసి విద్యార్థి సంఘం నిర్మాణ సదస్సులు నిర్వహించాలి.
భద్రాచలం కేంద్రంగా "తుడుం దెబ్బ"శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు కాబ్బకుల శ్రావణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి , వట్టం కన్నయ్య , భుర్కా యాదగిరి, మల్లెల రాము , పూనేం శ్రీను వట్టం జనార్ధన్, సువర్ణపాక వెంకటరత్నం, మాల్సూర్,అలెం కృష్ణ , పూనేం సందీప్ ,మల్లెల సారయ్య, కోటెం నాగేశ్వరరావు, పెనక సతీష్, పెనక వెంకన్న, శ్యామ్ రావు ,కల్తీ రమేష్, పొడుగు రామారావు, తదితరులు పాల్గొన్నారు

# షెడ్యూల్ తెగలల్లో వర్గీకరణ చేయాలి

**- తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్**



కొత్తగూడ ఫిబ్రవరి10 ప్రజా జ్యోతి : కొత్తగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆదివాసీ హక్కుల పోరాట సమితి – "తుడుం దెబ్బ" రాష్ట్ర కమిటి సమావేశం జరిగింది. ఈ సమావేశం నకు "తుడుం దెబ్బ" రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, జాతీయ కన్వీనర్ రమణల లక్ష్మయ్య లు హాజరై మాట్లాడారు...ఆదివాసీ హక్కులు , చట్టాల అమలు,ఆదివాసీల సమగ్ర అభివృద్ధి కొరకు "తుడుం దెబ్బ" గత (30) ముప్పై సంవత్సరాలుగ నిరంతరం పోరాడుతూనే ఉంది. ఇప్పటి వరకు ఆదివాసీల అనేక సమస్యలు పరిష్కరించుకోవడం జరిగింది. ఇంకా నిరంతర పోరాటం కొనసాగిస్తూనే ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. 1976 సం..నికి పూర్వం ఆదివాసీ గిరిజనుల అభివృద్ధి కొరకు అప్పుడున్న జనాభా ప్రకారం భారత రాజ్యాంగం ప్రకారం 4 శాతం రిజర్వేషన్లు ఉండగా కేవలం జీవన భృతి కోసం ఈ రాష్ట్రానికి వలస వచ్చిన బంజారా ( లంబాడ ) ,ఎరుకల, యనాధులను,కేవలం విద్యావకాశల కోసం అప్పుడున్న వారి జనాభా దామాషా తో 2 శాతం రిజర్వేషన్లను పెంచుతూ 1976 లో రాష్ట్రంలో 6 శాతం రిజర్వేషన్లు పెంచడం రిజర్వేషన్లు ఇవ్వడం జరిగింది. ఇతర రాష్ట్రాల్లో ఓసి,ఎస్సి, బిసి లుగ ఉన్న లంబాడాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ( షెడ్యూల్ ట్రైబ్) రిజర్వేషన్లను వాడుకోవడం వలసలు విపరీతంగా పెరిగి పోయాయి. దీని కారణంగా 1971 జనాభా లెక్కల ప్రకారం 86 వేల మంది ఉన్న లంబాడీలు నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల జనాభా గణన ప్రకారం లంబాడీలు 27 లక్షలకు పెరిగి పోయారు. ఈ వలసల వల్ల జన్యునుగా ఎస్టి ల్లో ఉన్న ఆదివాసీలకు రాజకీయంగా,ఉద్యోగ,ఉపాధి పరంగా అన్యాయం జరుగుతుంది. 1996 సం...లో ఏర్పాటైన " తుడుం దెబ్బ" ఎస్టి తెగ లల్లో వర్గీకరణ అవసరమని ఎజెండాగా ఎంచుకొని ఉద్యమాలు చేయడం జరుగుతోంది. ఇటీవల మతో పాటు సామాజిక సృహ కల్గిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం.ఆర్.పి.ఎస్) కూడ ఎస్సీ లల్లో వర్గీకరణ అవసరమని చేస్తున్న పోరాటం ఫలితంగా దేశ అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ ఎస్టీ ల్లో వర్గీకరణ చేసుకోవాలంటే ఆయా రాష్ట్రాలకు హక్కులు ఇవ్వడం జరిగింది. ఎస్సీ ల వర్గీకరణ కోసం జరుగుతున్న వారి పోరాటానికి ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" సంపూర్ణ మద్దతు ఇవ్వడం జరుగుతోంది. వారికి మద్దతు తెల్పుతూనే ఎస్టి ల్లో కూడా జనాభా దామాషా ప్రకారం కాకుండా గత 1976 లో జరిగిన దామాషా ప్రకారం,సామాజిక,ఆర్థిక కోణంలో వర్గీకరణ చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేయడం జరుగుతోందని అన్నారు .

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



**రాయపర్తి ,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో గ్రామ పెద్దలు గుడెల్లి వెంకన్న అనారోగ్యంతో మరణించగా సోమ వారం వారి పార్థివా దేహానికి నివాళు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించినరాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు,పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో సన్మార్గం



**తొర్రూరు,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):**
ఆధ్యాత్మిక చింతనతో సమాజం సన్మార్గంలో నడుస్తుందని జగద్గురు గీతాశ్రమ వ్యవస్థాపకులు జ్ఞాన చైతన్యానంద స్వామి తెలిపారు. మండలంలోని వెలికట్ట గ్రామ శివారులో నెలకొల్పిన జగద్గురు గీత ఆశ్రమ 20వ వార్షికోత్సవంలో భాగంగా ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాలు సోమవారంతో ముగిశాయి. గీతా ఆశ్రమ వ్యవస్థాపకులు జ్ఞాన చైతన్యానంద స్వామి ఆధ్వర్యంలో కొనసాగుతున్న వార్షికోత్సవంలో భాగంగాచీరాలకు చెందిన ప్రణవానంద స్వామి, కోరుట్లకు చెందిన జగదీశ్వర్ ఆనందగిరి స్వామి, సూర్య ప్రకాశానంద స్వామి, ప్రశాంత నందగిరి స్వామి లు ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. ఈ సందర్భంగా జ్ఞానచైతన్యానంద స్వామి మాట్లాడుతూనిత్య భగవన్నామ స్మరణతో మనిషికి ఆరోగ్యం, ఆనందం, జీవిత పరమార్థం దొరుకుతుందని తెలిపారు. దైనందిన జీవితంలో ఆధ్యాత్మిక చింతన ఒక భాగమని, ఆధ్యాత్మికత, క్రమశిక్షణ నిజాయితీగా జీవించడానికి అలవాటును నేర్పిస్తుందన్నారు. ప్రతీ వ్యక్తి భక్తిభావాన్ని అలవరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సభ్యులు గురిజాల సోమిరెడ్డి, ప్రతి కంఠం వెంకటేశ్వర రాజు, బోయిన రవీందర్,చిత్తలూరి సతీష్, పబ్బోజు వెంకటాచారి, వెంకటేశ్వర్లు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.
ప్రజల ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టొద్దు.

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి టౌన్,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):**
ప్రజల ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టొద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ సమస్యలపై వచ్చిన బాధితుల నుంచి ఎస్పీ గారు పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులకు చట్టపరంగా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి గారు అధికారులు ఆదేశించారు.

## స్థానిక ఎన్నికల వేళ బిఆర్ఎస్ పార్టీకి ఎర్రబెల్లికి గట్టి షాక్.





**రాయపర్తి ,ఫిబ్రవరి09 (ప్రజాజ్యోతి):**
పాలకుర్తి నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్. పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఎర్రబెల్లికి దెబ్బ మీద దెబ్బ. నిన్న జడ్పీ కో అప్షన్ సభ్యులు ఎండి మాదర్..నేడు జిల్లా నాయకులు బిల్లా సుదీర్. అనుచరుల పార్టీ మార్పుపై అయోమయంలో ఎర్రబెల్లి. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అనుచరుడు, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి పార్టీకి రాజీనామా చేసి, తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరిక గాంధీభవన్‌లో మాజీ పార్లమెంట్ సభ్యులు టి.పీ.సీ.సీ వర్కింగ్ ప్రెసిడెంట్ హోజరుద్దీన్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో సోమవారం జరిగింది జరిగింది. టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ పార్లమెంట్ సభ్యులు .ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి బిల్లా సుధీర్ రెడ్డికి , రైతు కోఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావుకుకాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.
ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గంలో అవినీతి కి మారుపేరుగా నిలిచిందని, ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలను మోసం చేస్తూ తిరుగుతున్నారని, నమ్మిన నాయకులను వెనుక నుండి దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని తెలిపారు. పార్టీలో అందరితో కలిసి పార్టీ కోసం కష్టపడతానని అన్నారు. ఈ సందర్భంగా టి పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హోజరుద్దీన్ మాట్ల

## వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో6 మండలాల్లో ఎంపీటీసీ, జెడ్పిటిసి ,సర్పంచ్ స్థానాలన్నీ మనమే గెలుస్తున్నం



**రాయపర్తి ,ఫిబ్రవరి09 (ప్రజాజ్యోతి):**
రాయపర్తి మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా అబద్ధాలతోనే కాలం వెలదీస్తుంది అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పిటిసి స్థానాలు ఆరు మండలాల్లో మన పార్టీ గెలవబోతున్నది తెలిపారు. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డులు ఎటు పోయినాయి అని ప్రశ్నించారు. ఇప్పటికేస్థానిక ఎన్నికలు వస్తున్నాయని గ్రామ సభలు పెట్టి గ్రామాల్లో అలుజడలు సృష్టిస్తున్నారు. ఇన్ని రోజులు చేసినా సర్వేలు ఉత్తవేన ఇదేనా ప్రజాపాలన అని ఎద్దేవ చేశారు. ఇప్పుడు స్థానిక ఎలక్షన్లు ఉన్నాయని లీడర్ లకు గాలం వేసి జాయినింగ్ చేస్తున్నారు. పోయేది బ్లాక్మెయిల్ రాజకీయాలు చేసే వ్యక్తులే తప్ప అసలు అయిన కార్యకర్తలు ఎవలు పోవట్లేదు... ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా నేనున్నా మన పార్టీ ఉంది. ఇలాంటి బ్రోకర్ గాళ్లను పోయినంతమాత్రాన మనకు పోయేది ఏమీ లేదు. ఇలాంటి బ్రోకర్ గాళ్ళు చేయబట్టి కిందిస్థాయి కార్యకర్తలు ఇబ్బంది పడ్డారు. ఈ మండలంలో ఇలాంటి బ్రోకర్ పోవడం వల్ల ఇంకా నికార్సయిన కార్యకర్తలు అనేకమంది కార్యకర్తలు ముందుకు వస్తున్నారు... ఈ కార్యక్రమం లో మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు, జిల్లా పార్టీ నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జి పల్లా సుందర్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ అభిమాన సంఘం అడహక్ కమిటీ ఎంపిక



**తొర్రూరు,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):**
విశ్వ విఖ్యాత నట సార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు అభిమాన సంఘం అడహక్ కమిటీని ఈ రోజు పాటిమీది గుడి ప్రాంగణంలో ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. ఈ అడహక్ కమిటీలో కన్వీనర్ గా పేర్ల జంపన్న, కో కన్వీనర్లుగా ధరావతు భీమా నాయక్, సముద్రాల సోమన్న, ఎండీ మాలిక్, రామగిరి మురళీ ధర్, మంగళ పెల్లి ఆశయ్య, వీ.రమేష్,పల్లె ఏకాంతం,కొయ్యడ సాంబశివ గౌడ్, గౌరవ సలహాదా రులుగా దొనికెన కుమారస్వామి, పోతురాజు యాకేందర్, తుర్పాటి చిన్న అంజయ్య,ఎన్నమనేని శ్రీని వాస్ రావు, అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, బిజ్జాల శంకర్, పేర్ల ఉప్పల య్య, భాస్కర్ మరియు కమిటీ సభ్యులుగా మోటం శీను, నర్కుటి పుల్లయ్య, పస్తం ఉప్పలయ్య, పేర్ల సమ్మయ్య,గాదేగాని వెంకన్న, మానగాని అరుణ్ కుమార్, పత్తి శ్రీనివాస్ లను ఎంపిక చేయడం జరిగింది.

## అయిత రాజు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.

**రాయపర్తి,ఫిబ్రవరి09 (ప్రజాజ్యోతి):**
రాయపర్తి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఐత రాజు జన్మదినం సందర్భంగా సోమవారం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతల

**రాయపర్తి ,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):**
పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు హనుమాన్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు సోమ వారంరాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడెల్లి వెంకన్న అనారోగ్యంతో మరణించగావారి పార్థివ దేహాన్ని సందర్శించి,పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఐ రెడ్డి ఎల్లారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర శ్రీధర్ మాజీ సర్పంచ్ లేత ఆకుల సుమతి యాదవ రెడ్డి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బాబు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య ఉల్లెంగల నర్సయ్య,లేతకుల రత్నాకర్ రెడ్డి,ఉల్లెంగల యాదగిరి ఈదులకంటి మైపాల్ రెడ్డి పగిడిపల్లి భీమారెడ్డి పరుపాటి రాజు బచ్చలి యాకయ్య బుచ్చిరెడ్డి పరుపాటి యాకూబ్ రెడ్డి బొమ్మినేని గౌతమ్ రెడ్డి బోనాసి సతీష్ తదితరులు, పాల్గొన్నారు.

# మరిపెడలో ఉచిత కంటి ఆపరేషన్ క్యాంప్





**మరిపెడ,ఫిబ్రవరి09 (ప్రజాజ్యోతి):** ప్రగతి సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించడం అభినందనీయం అని మరిపెడ మండల తహశీల్దార్ సైదులు అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక ఆడిటోరియంలో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించారు. ఈకార్య క్రమానికి ముఖ్య అతిథులుగా మరిపెడ తహశీల్దార్ సైదులు,అతి థులుగా మెడికల్ ఆఫీసర్ గూగులోత్ రవి,ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ లు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంప్ నుప్రారంభించారు. ఈసందర్భగా వారు మాట్లాడుతు ప్రగతి సేవాసమితి ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత ముప్పై ఏండ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆర్థిక అక్షరాస్యత కోసం పనిచేస్తుందని తెలిపారు. ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రగతి సేవాసమితి ఆర్థిక అక్షరాస్యత తోపాటు విద్య, వైద్యం,వృత్తి నైపుణ్య శిక్షణతోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిభిరంలో 68 మందికి పరీక్షలు చేయగా 34మందిని శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ కు ఆపరేషన్ కోసం పంపామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవా సమితి తొర్రూరు క్లస్టర్ కో ఆర్డినేటర్ ఐనాల పరశు రాములు,శంకర కంటి ఆసుపత్రి క్యాంప్ కో ఆర్డినేటర్ శివగంగ, ప్రగతి సేవాసమితి మండల కో ఆర్డినేటర్ జినక సువార్త,ఏరియా కో ఆర్డినేటర్ బాషింగు వీరబాబు,తాళ్ళ ఊకల్ కో-ఆర్డినేటర్ తప్పెట్ల సతీష్,మరిపెడ కో-ఆర్డినేటర్ వెంకటర మణ,గాలివారిగూడెం కో- ఆర్డినేటర్ ఈదుల మహేశ్వరీ, అబ్బాయిపాలెం కో-ఆర్డినేటర్ జినక క్రిష్ణమూర్తి,యల్లంపేట కో-ఆర్డినేటర్ నలబోతు విజయ,గుండంరాజుపల్లి కో ఆర్డినేటర్ బర్పటి సంధ్య,శంకర కంటి ఆసుపత్రి సిబ్బది అర్చన,సోనమ్, ప్రాన్స్,దివ్య,రిషాద్,పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

**-బానోజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిఎం అండ్ హెచ్ ఓ డా.బి సాంబశివరావు**



**వరంగల్, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా బానోజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు టీ హబ్, పైలిటీ కేర్ సెంటర్లలో సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు పర్యటించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించడం జరిగినది. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరినారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని, ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని అన్నారు.

మహిళా ఆరోగ్య క్లినిక్ లు, ఆరోగ్య కేంద్రాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించారు కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని అన్నారు. వైద్యాధికారులు మరియు సిబ్బందితో సమీక్షించి ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేయడం జరిగినది.



సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్ , డెమో అనిల్ కుమార్, టీ హబ్ సిబ్బంది, పైలిటి కేర్ సెంటర్ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ నామినేషన్



**టేకుమట్ల ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి) :** వరంగల్,ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్లు లొ భాగంగా సంగం రేడ్డి సుందర్ రాజ్ యాదవ్ అభ్యర్థిగా నామినేషన్ నల్గొండ లో వేయడం జరిగింది,ఈ నామినేషన్ కార్యక్రమానికి టేకుమట్ల మండల బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాజీ ఎంపీటీసీ ఆది రఘు, మాజీ సర్పంచ్ ఉద్దమారి మహేష్ యాదవ్, భూపతి సంపత్ కుమార్, మండల రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ లో అక్రమ బిల్లులపై విచారణ జరపాలి

**- ఏఎస్పీ జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్**



**వెంకటాపురం,ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా,వెంకటాపురం మండలం ఐసిడిఎస్ వెంకటాపురం ప్రాజెక్ట్ పరిధిలో అక్రమ బిల్లులపై విచారణ జరిపించాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు జిల్లా పర్యవేక్షణ అధికారికి సోమవారం మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ..వెంకటాపురం అంగన్వాడి కేంద్రాలలో సిబ్బంది సమయపాలన పాటించాలని,చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. 0-6 సంవత్సరాల కంటే తక్కువ వయస్సుగల పిల్లలకు,గర్భిణీ స్త్రీలకు,పాలిచ్చే తల్లులకు ఐసిడిఎస్ పథకం కింద నాణ్యమైన పోషకాహారం మెనూ ప్రకారం అందించాలని కోరారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కొన్ని అంగన్వాడి కేంద్రాల్లో టీచర్లు, సిబ్బంది సమయ పాలన పాటించడం లేదని అన్నారు. సూపర్వైజర్స్,డిడబ్ల్యు ఓకు సంబంధించి 2023, 2024 సం,వరకు ఐసిడిఎస్ వెంకటాపురం ప్రాజెక్ట్ పరిధిలో అక్రమ బిల్లులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షులు తాటి రాంబాబు,నాగరాజు,నురిటీ నవదీప్,బొగ్గుల రాజ్ కుమార్,సోర్లం మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# తాపీమేస్త్రి సంఘం డివిజన్ అధ్యక్షునిగా హరిప్రసాద్



**తొర్రూరు,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):** సగర తాపీ మేస్త్రి కార్మిక సంఘం తొర్రూరు డివిజన్ అధ్యక్షునిగా సోమ హరిప్రసాద్ ఎన్నికయ్యారు. డివిజన్ కేంద్రంలోని 14 వ వార్డులో ఉన్న సంఘ కార్యాలయంలో సోమవారం సగర తాపీ మేస్త్రి సంఘం డివిజన్ అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించారు. ఈ అధ్యక్ష పదవికి మార్క సాంబయ్య, సోమ హరిప్రసాద్ లు పోటీ చేయగా సాంబయ్య పై హరిప్రసాద్ గెలుపొందారు. ఈ సందర్భంగా తాపీ మేస్త్రీల సంఘం సభ్యులు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. నూతన అధ్యక్షుడు సోమ హరిప్రసాద్ మాట్లాడుతూ తాపీ మేస్త్రీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, తనపై నమ్మకంతో డివిజన్ అధ్యక్షునిగా ఎన్నుకున్న తాపీ మేస్త్రీల సభ్యులకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు హరిప్రసాద్ ను కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ పూలమాలవేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారులు సోమ సత్యం, సోమ సాంబయ్య, వేముల వెంకన్న,దుంపల సమ్మయ్య,గుంజి నరసింహులు, మేస్త్రి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీలో ప్రథమ స్థానం సాధించిన మరిపెడ హై స్కూల్



**మరిపెడ,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):** ఉగ్గంపల్లి మంచ్య తండా లో ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా రెండు రోజులు హై స్కూల్ స్థాయి గోర్ క్రీడాకారుల కబడ్డీ క్రీడలు జరిగాయి. ఇందులో కబడ్డీ బాలికల విభాగంలో మరిపెడ ఉన్నత పాఠశాల ప్రథమ బహుమతి సాధించడం జరిగింది. విజేతలకు ?8,000 ల నగదు బహుమతి అందజేయడం జరిగింది. మరిపెడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు అనంతరావు విజేతలైన విద్యార్థులను మరియు వ్యాయామ ఉపాధ్యాయురాలు రాజకుమారిని అసెంబ్లీ సమావేశంలో అభినందించారు. విద్యార్థినీ విద్యార్థులు ఈ విధంగా చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించి విజేతలుగా నిలవడం ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్,ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలి.

**-విచారణ అధికారులకు వినతి పత్రం అందించిన టీచర్లు**



**వెంకటాపురం,ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా,వెంకటాపురం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో జరుగుతున్న వివాదాలపై విచారణ నిమిత్తం వచ్చిన జిల్లా అధికారులను సీఐటీయూ మండల నాయకులు కుమ్మరి.శ్రీను ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు విచారణ అధికారులకు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందించారు. డిమాండ్స్ వివరాలుఅంగన్వాడి సెంటర్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలి,టీచర్లు లేనిచోట టీచర్స్ ను నియమించాలి,ఆయాలు లేని చోట ఆయాలను నియమించాలి,పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి,ఇక్కడ జరుగుతున్న సమస్యలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి,అద్దె భవనాలు లేకుండా శాశ్వత భవనాలు నిర్మించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సడాలు,బిక్షావతి,రత్న కుమారి,సత్యనారాయణమ్మ, హంసరేఖ ,స్వరూప,ఈశ్వరి,విజయలక్ష్మి,చంద్రకళ,బేబి,వెంకటరమణ పాల్గొన్నారు.

## డీజే యజమానుల బైండోవర్.




**ఎల్కతుర్తి ,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని డీజే యజమానులను స్థానిక సీఐ పులి రమేష్. ఎస్సై ఏ. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో జగత్ సింగ్ ముందు బైండోవర్ చేశారు సీఐ మాట్లాడుతూ డీజే అధిక సౌండ్ పెట్టడం వల్ల గుండెపోటు అల్లర్లు దాడులు జరుగుతున్నందున ప్రజలకు ఎలాంటి ఆటంకం కలగకుండా వివాహ ఊరేగింపులో డీజే లను ఇకపై వినియోగించరాదని తెలిపారు. డీజే లను వినియోగించినచో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని లేనిచో ఆరు నెలలు జైలు శిక్ష జరిమానా విధించ పడతాయని సీఐ హెచ్చరించారు.

## దామెర ఎంపిడిఓ గా బాధ్యతలు స్వీకరించిన గజ్జెల విమల



**దామెర, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):**
దామెర నూతన ఎంపిడిఓ గా గజ్జెల విమల బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు సోమవారం పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంజపెల్లి నరేష్ ఆధ్వర్యంలో ఎంపిడీవో ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు అందచేశారు. ఎంపిడీవో గజ్జెల విమల ప్రస్తుతం వేలేరు మండల ఎంపివో గా ఉన్నారు. కాగా ఎంపిడీవో గా బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఫోరం రాష్ట్ర ఈసి మెంబర్ అర్షం శ్రీనివాస్, జిల్లా జాయింట్ సెక్రటరీ శివ శంకర్, ఉపాధ్యక్షులు మనోహర్, డివిజన్ అధ్యక్షులు వేణు మాధవ్, కార్యదర్శులు సందీప్, సిరివెన్నెల, రజిత, కవిత, పద్మ, సుకన్య, రామ్మూర్తి, మనిదీప్ మరియు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతులను తక్షణమే పరిష్కరించండి

-బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

-బల్దియా ప్రధాన కార్యాలయంలో ప్రజావాణిలో ప్రజల నుంచి వినతుల స్వీకరణ



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):**
ప్రజావాణిలో వినతులు అందించే ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్-16, హెల్త్ సానిటేషన్-08, ప్రాపర్టీ టాక్స(రెవెన్యూ)-11, టౌన్ ప్లానింగ్-32, మంచినీటి సరఫరా-07, హార్టికల్చర్- 0 మొత్తం 75 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి, హెచ్ ఓ లు రాజేష్, లక్ష్మారెడ్డి బయాలజిస్ట్ మాధవ రెడ్డి, ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మోడల్ హౌస్ ను నాణ్యతతో నిర్మించాలి

-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):**
ఇందిరమ్మ మోడల్ హౌస్ ను నిబంధనల మేరకు నాణ్యతతో నిర్మాణం పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నమ్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌజ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ మోడల్ హౌస్ ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు, సెట్ బ్యాక్ ఎంత పెట్టారు, మెటీరియల్ ఏమి వాడుతున్నారు, క్యూరింగ్ ఏవిధంగా చేస్తున్నారు, ఏ బ్రిక్స్ వాడుతున్నారు, తదితర వివరాలను హౌసింగ్ అధికారి రాజేందర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి ఉపయోగపడే సిమెంట్ ఇటుకల తయారీని మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అందించే నిధులతో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఏ విధంగా ఉంటుందో మోడల్ హౌస్ ఉండేలా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ఎంఈఓ రాంధన్, ఇతర అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా ధర్మసాగర్ మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ హాస్టల్, సాంఘిక సంక్షేమ హాస్టల్, దేవాదుల క్వార్టర్స్ నిరుపయోగంగా ఉండడంతో వాటిని అధికారులతో కలిసి సోమవారం కలెక్టర్ పరిశీలించారు. హాస్టల్స్, దేవాదుల క్వార్టర్స్ నిరుపయోగంగా ఉండడానికి గల కారణాలను సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇక్కడి నుంచి హనుమకొండకు హాస్టల్స్ ను మార్చిన విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీటి విషయమై కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులు అందించే నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. హాస్టల్స్ ను తిరిగి తీసుకువచ్చే విషయమై పరిశీలన చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ ఈడీ బాలరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా టి.ఆర్.ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ బర్త్డే

-రైతు రక్షణ సమితి నేతకు శుభాకాంక్షల వెల్లువ..



**ఎల్కతుర్తి ,ఫిబ్రవరి09 (ప్రజాజ్యోతి):**
ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతురక్షణ సమితి (టీఆర్ఆర్ఎస్) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగె భాస్కర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఆయన పుట్టిన రోజు సందర్భంగా నేతలు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషుల నుంచి ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. భవిష్యత్తులో రైతు సంఘం నేతగా, నాయకుడిగా హింగె భాస్కర్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన శ్రేయోభిలాషులు అందరూ ఆకాంక్షించారు. కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్, ఆరె సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు, రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకన్న ..హింగె భాస్కర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో ఆయనను ఘనంగా సన్మానించారు. హుజూ రాబాద్ ఏసీపీ సీహెచ్ శ్రీనివాస్ జి .. భాస్కర్‌కు ప్రత్యేకంగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీతో పాటు సంఘం నేతలు జెండా రాజేశ్ తదితరులు భాస్కర్‌కు బర్త్ డే విషెస్ చెప్పారు. రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కిషన్‌రావు వరికెలతో పాటు ఎల్కతుర్తి మండల సంఘం నాయకులు, మండల పరిధిలోని వివిధ గ్రామాల నాయకులు, రైతులు సైతం హింగె భాస్కర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు ప్రత్యేకంగా తెలిపారు. రైతుల పక్షాన వారి సమస్యల పరిష్కారానికి తన వంతుగా పోరాటం చేస్తున్న భాస్కర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా వర్ధిల్లాలని దీవెనలు అందజేశారు.



## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దానా బస్తాల వితరణ



**గణపురం,ఫిబ్రవరి09 (ప్రజాజ్యోతి):**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ల గోశాల గోమాతలకు వరంగల్ కు చెందిన నేరేడు కోమ్మ నర్సింగరావు, శైలజ దంపతులు, వివాహ వార్షికోత్సవం సందర్భంగా గణపురం మండల కేంద్రానికి చెందిన ప్రసాద్ హోటల్ నిర్వాహకులు రెబ్బ ప్రసాద్ నాగమణి దంపతులు, థౌసండ్ క్వార్టర్స్ కు చెందిన సింగరేణి ఉద్యోగి కుందేళ్ళ జ్యోతి, చిన్నయ్య దంపతులు దాన బస్తాలను అందజేశారు. సోమవారం రుద్రాభిషేకం అనంతరం దాన బస్తాలను అందజేసిన దంపతులకు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఆలయానికి దాన బస్తాలు అందజేసిన దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## పిడిఎస్ బియ్యం పట్టివేత



**హనుమకొండ జిల్లా ప్రతినిధి:,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా కేంద్రంలోని రెడ్డి కాలనీలో పిడిఎస్ బియ్యం నిల్వలు ఉన్నాయనే సమాచారంతో టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సిఐ ఎం రంజిత్ తనిఖీలు నిర్వహించగా కొండ లలిత వద్ద 26 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టుకోవడం జరిగింది. వాటి విలువ దాదాపు 65000 రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ పట్టుకున్న నిల్వలను తదుపరి చర్యల నిమిత్తం హనుమకొండ పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీలలో టాస్క్ ఫోర్స్ ఎస్సై దిలీప్, సిబ్బంది పాల్గొన్నారు.



# గుండం శివాలయం కు 20 లక్షల రూ..నిధులు మంజూరు

**- మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి**



**కొత్తగూడ ,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం శ్రీ రాజరాజేశ్వర స్వామి శివాలయం గుండం జాతర ఈనెల 24 నుండి 30వ తేదీ వరకు జరుగు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా... భక్తులు సేధా తీర్చుట మరియు సౌకర్యాల కోసం తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క కి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్ విన్నపాన్ని తెలియజేశారు వెంటనే సానుకూలంగా స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క . 10 లక్షల రూ.. గల నూతన రేకుల షెడ్డు నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం మరియు 10 లక్షల రూ.. గల గుండం చెరువుకు స్నాన ఘట్టాలు మెట్లు భక్తుల వసతి కోసం మొత్తం 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ అనసూయ సీతక్క..

ఏజెన్సీ ప్రాంతంలో అటు పాకాల సరస్సు ఇటు గుండం సరస్సు పచ్చని ప్రకృతి నడుమ అందమైన కాకతీయులనాటి క్రీస్తుపూర్వం దేవాలయం శ్రీ రాజరాజేశ్వర స్వామి శివాలయం ప్రతి మహాశివరాత్రి సందర్భంగా.. ఇక్కడ స్వామివారికి కళ్యాణం చేస్తారు కళ్యాణ ఘట్టంలో భక్తులు చుట్టూ నలుమూలల కొత్తగూడ , పోగుళ్లపల్లి ఓటాయి రాంపూర్ ఎదులపల్లి, వేలుబెల్లి, కోనాపూర్ సాదిరెడ్డిపల్లి ఎంచగూడా, మండలంలోని అన్ని గ్రామాలతో పాటు... నర్సంపేట , ఖానాపూర్, చెన్నారావుపేట, నల్లబెల్లి, మల్లంపల్లి, ములుగు, దుగ్గొండి, వరంగల్, మండలాల నుండి భక్తులు పోటెత్తుతారు స్వామి వారి కళ్యాణ ఘట్టంలో భాగంగా... సంకీర్తనలు భజనలు శివనామ నామంతో ఓం నమశ్శివాయ అంటూ ఆలయం శివనామ స్మరణతో మార్మోగుతుంది భక్తుల సౌకర్యం కోసం ముందుగా మన మంత్రిగారు 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు గుండం దేవాలయ కమిటీ సభ్యులు. మంత్రి ఆదేశాల మేరకుపండిత్ భాను శాస్త్రి వేద మంత్రోచ్చారణ నడుమ వారి దివ్య కరకరములచే భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి, వజ్జ సారయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,సుంకరబోయిన మొగిలి కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వీరనేని వెంకటేశ్వరరావు జిల్లా నాయకులు, భానోత్ విజయ రూప్సింగ్ మాజీ ఎంపీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, పులుసం పుష్పలత సరోజన మాజీ జెడ్పిటిసి, గట్టి బాబు మాజీ సర్పంచ్, గట్టి రమేష్, గుల్లపల్లి శ్రీనివాస్, లక్కాకుల రాజు, వద్ది సోమయ్య, బిట్ల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# శవ పరీక్షల కేంద్రం నిర్వహణ పటిష్టంగా జరగాలి

**- జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**




**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):** ఎంజీఎం ఆసుపత్రిలో శవ పరీక్షల కేంద్రం నిర్వహణ పటిష్టంగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో శవ పరీక్షల కేంద్ర నిర్వహణపై జరిగిన సమావేశంలో కలెక్టర్ సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుట కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ శవాల పోస్టుమార్టం సకాలంలో జరిగి గౌరవంగా పంపేలా ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మెడికల్, ఫోరెన్సిక్, మున్సిపల్, పోలీస్ అధికారులు సమన్వయంతో పోస్టుమార్టం త్వరతంగా నిర్వహించాలన్నారు. మార్చురీకు వెంటనే మంచినీటి పైప్ లైన్ వేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మార్చురీలో సీసీ కెమెరా, ఆడియో రికార్డింగ్ తో సహా ఏర్పాటు చేయాలని, తక్షణమే ఆటో మాల్ లో జనరేటర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఎంజీఎం సూపరింటెండెంట్ ను ఆదేశించారు. అనాథ శవాలను న్యాయబద్ధంగా 72 గంటల్లో పంచనామా చేసి ఖననం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తగినంత సెక్యూరిటీ ఉండేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారిని ఆదేశించారు. శవాలను కప్పుటకు అవసరమైన తెల్ల వస్త్రాన్ని, బాక్సులు తదితరాలను సమకూర్చాలని ఆదేశించారు. నిర్వహణ సక్రమంగా జరిగే విధంగా అధికారులు ఆకస్మికంగా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంజీఎం పర్యవేక్షకులు డాక్టర్ కిషోర్, ఆర్ఎంఓ శ్రీనివాస్,ఫోరెన్సిక్ ప్రొఫెసర్ లక్ష్మణరావు, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, మట్వాడ ఎస్ఐ సాంబయ్య, డి ఈ రంగారావు, తహసిల్దార్ ఇక్బాల్ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



**ఆత్మకూరు, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):** మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శి ంచారు. సోమవారం ఆత్మకూరు మండలం అగ్రంపాడు గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలియా గారి తండ్రి చనిపోయిన విషయం తెలుసుకున్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాళులు అర్పించినారు. నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడు కుంటానని అన్నారు. గత పది రోజుల క్రితం సారలమ్మ జాతర పూజారి తండ్రి చనిపోయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని ఓదార్చారు. ఎమ్మెల్యే తో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, జాతర చైర్మన్ రమేష్, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాజు, మాజీ వైస్ ఎంపీపీ ముద్ధం సాంబయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం స్వామి,అలువాల రవి, ముద్దం కృష్ణ, ధర్మేందర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతా, ఎమ్మెల్యే జిఎస్ ఆర్,



**శాయంపేట ,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):** భూపాలపల్లి నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దానని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోబీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అవగాహన ర్యాలీ లో పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే అత్యంత పారదర్శకంగా జరిగిందన్నారు. కులగణన సర్వేను మళ్లీ చేయాలన్న కేటీఆర్ వ్యాఖ్యలను యావత్ బీసీ సమాజం అస్సలు క్షమించదని అన్నారు. పదేళ్ల క్రితం సమగ్ర కుటుంబ సర్వే చేసి కనీసం ఆ లెక్కలను కూడా సమాజానికి చెప్పలేదని ఇప్పుడు కేటీఆర్ కులగణన సర్వేను మళ్లీ చేయాలని మాట్లాడటం విడ్డూరంగా ఉన్నదని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన ఏడాది కాలంలోనే ప్రభుత్వానికి ప్రజల్లో మంచి పేరు వస్తుంటే చూసి ఓర్వలేక కేటీఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. ఎంతో శాస్త్రీయంగా ప్రభుత్వ సిబ్బందితో ఇంటింటికి తిప్పి పరిశీలించి మరీ వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారాస – బీజేపీ లోపాయికారి ఒప్పందాలను చేసుకునన్నారని ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా శాయంపేటలో రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన వారికి తప్పకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు కోరుకున్నట్టుగా మండలానికి అంబులెన్స్ సౌకర్యం కల్పించడం జరిగిందని సీసీ రోడ్లు సైడ్ డ్రైనేజీలు నిర్మించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు వారి ఉనికి కోసం విమర్శలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధ్యమైనంత మేరకు ఎక్కువ స్థానాలు ఏకగ్రీవం అయ్యేలా కృషి చేయాలని నేతలకు పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు గ్రామాలలో కలిసికట్టుగా పనిచేయాలని, వర్గాలుగా విడిపోయి గ్రామాలల్లో ఇబ్బందికర పరిస్థితులను సృష్టిస్తే ఉపేక్షించేది లేదని కార్యకర్తలను హెచ్చరించారు.

# మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా షేక్**




**పాలకుర్తి ,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):** మహాశివరాత్రి పర్వది నాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 25 నుండి మార్చి 01 వరకు నిర్వహించే శ్రీ సోమేశ్వర లక్ష్మీనర సింహస్వామి దేవస్థానం జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సోమవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య సౌకర్యాలు,24 గంటల విద్యుత్తు సౌకర్యాలు కల్పించాలని, పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు లక్షకు పైగా వస్తారని వారిక ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతూ పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఎలక్షన్ కోడ్ ను దృష్టిలో ఉంచుకొని జాతర లో ప్రచారాల కొరకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని తెలిపారు. జాతర నిర్వహణపై రోజువారీగా సమీక్షించు కుంటూ సమాచారం అందిబాలని తెలిపారు. నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, అవసరమైతే జనరేటర్ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వైద్య శిబిరాలు అత్యవసరమయ్యే మందులు 24 గంటలు వైద్య సిబ్బంది భక్తులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. శానిటేషన్, బ్లీచింగ్ చేయించాలని, త్రాగునీరు క్లోరినేషన్, దోమల నియంత్రణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు. ఆర్టీసీ అధికారులు తొర్రూరు, సూర్యాపేట, హనుమకొండ బస్సు డిపోలనుండి అదనంగా బస్సులను వేయాలన్నారు. అధికారులు భక్తులకు సహకరించాల న్నారు. దైవ దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా బార్ కేడింగ్ చేపట్టలని, ఘాట్ రూట్ లో త్రాగునీరు కల్పిం చాలని, వాహనాలు వేగాన్ని నియంత్రించేలా స్పీడ్ లిమిట్ సూచికలు ఏర్పాటు చేయా లని ఆర్ అండ్ బి అధికారు లకు తెలిపారు. ఆలయ ప్రాంగణ మంతా లైట్లు ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో డిసిపి రాజమహేంద్ర నాయక్ ఏసీపీలు, జాతర నిర్వహణ నోడల్ అధికారి ఆర్డీవో వెంకన్న, డిఆర్డిఓ వసంత, జిల్లా వైద్య అధికారి మల్లికార్జున్ రావు, డిపిఓ స్వరూప, పోలీస్, ఎక్సైజ్, దేవాదాయ శాఖ అధికారులు, తాసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



**రాయపర్తి ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు లెక్కల మాధవ రెడ్డి అనారోగ్యంతో మరణించగా సోమవారం వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే జిఎస్ఆర్



**టేకుమట్ల ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి):** మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జి రమేష్ కూతురి వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమం లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొని ఆశీర్వదించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్,కత్తి సంపత్,దాసరపు సదానందం,మాదం కొమురయ్య,మోతే రాజమౌళి,రాజేశం, ఆడెపు సంపత్,గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## గీతకార్మికుల సమస్యలను పరిష్కరించాలి.



**రాయపర్తి,ఫిబ్రవరి09 (ప్రజాజ్యోతి):** గీతకార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పులి సోమయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కల్లుగీత కార్మికసంఘం ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమ%శీ%లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న మన గీత కార్మికుల రాతలు మారడంలేదని గీతకార్మికులపై ఏ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన చిన్నచూపే చూస్తున్నదని అన్నారు. కే.జీ.కే.ఎస్. రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమీక్షలో మండల అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగిందనీ అన్నారు. ఇకపై మన గౌడ కులస్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండ చూసుకునేందుకు మండల కమిటీ అందుబాటులో ఉంటుందని అన్నారు. అనంతరం గీత కార్మికులకు సేఫ్టీ మోకులు, అర్హులైన వారికి పెన్షన్, వృత్తి రీత్యా మోటార్ సైకిల్ లను ప్రభుత్వం వెంటనే అందివ్వాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పులి సోమయ్య గౌడ్ ,గౌరవ అధ్యక్షులు తెరాల సదానందం గౌడ్, ప్రధాన కార్యదర్శి పెదగొని సంపత్ గౌడ్, ఉపాధ్యక్షులు నాలం రవి గౌడ్ ,సోషల్ మీడియా మండల అధ్యక్షుడు పంతంగి వేణుగౌడ్ ,మండల సుధాకర్ గౌడ్ లు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలి.

**- విచారణ అధికారులకు వినతి పత్రం అందించిన టీచర్లు**



**వెంకటాపురం,ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా,వెంకటాపురం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో జరుగుతున్న వివాదాలపై విచారణ నిమిత్తం వచ్చిన జిల్లా అధికారులను సీఐటీయూ మండల నాయకులు కుమ్మరి.శ్రీను ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు విచారణ అధికారులకు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందించారు. డిమాండ్స్ వివరాలుఅంగన్వాడి సెంటర్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలి,టీచర్లు లేనిచోట టీచర్స్ ను నియమించాలి,ఆయాలు లేని చోట ఆయాలను నియమించాలి,పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి ,ఇక్కడ జరుగుతున్న సమస్యలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి,అద్దె భవనాలు లేకుండా శాశ్వత భవనాలు నిర్మించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సడాలు,బిక్షావతి,రత్న కుమారి,సత్యనారాయణమ్మ ,హంసరేఖ,స్వరూప, ఈశ్వరి,విజయలక్ష్మి,చంద్రకళ,బేబి,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీరాజ్ శాఖలో అవినీతి తిమింగలం..!





**-ఇంటి అనుమతికి రూ.10వేలు..పంచాయతీ రాజ్ శాఖ ఏఈ రమేష్ డిమాండ్..**

**-మధ్యవర్తి గుగులోత్ సారయ్యతో డీల్..**

**-1 ఏఈ రమేష్,ఏ-2 గా సారయ్యపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపిన ఏసిబి అధికారులు**

**సంగెం,ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి):** ఇంటి నిర్మాణ అనుమతులకు క్లియరెన్స్ కోసం రిటైర్డ్ సింగరేణి ఎంప్లాయి నుండి లంచం డిమాండ్ చేసిన పంచాయతీరాజ్ శాఖ ఏఈ రమేష్ ను సోమవారం రోజున ఏసిబి అధికారులు పట్టుకున్నారు. వివరాలోకి వెళ్ళితే...వరంగల్ జిల్లా సంగెం మండలంలోని కుంటపల్లి గ్రామానికి చెందిన సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయి తన భార్య పేరు మీద ఇంటి నిర్మాణానికి దరఖాస్తు చేసుకున్నాడు. ఈ దరఖాస్తును పూర్తి చేసేందుకు పంచాయితీరాజ్ ఏఈ రమేష్ తన దగ్గర ఉండే మధ్యవర్తి గుగులోత్ సారయ్య ద్వారా రూపాయలు పది వెయ్యిలు డిమాండ్ చేశారు. మధ్యవర్తి సారయ్యతో బాధితుడు ఒప్పందం కుదుర్చుకున్నాడు. అనంతరం బాధితుడు ఏసిబి అధికారులను 5వ తారిఖున ఆశ్రయించాడు. ఈ మేరకు సోమవారం రోజున హన్మకొండ లోని డి.మార్ట్ వెనుకాల బాధితుడి నుండి రూపాయలు పది వెయ్యిలు నగదు ఇస్తుండగా మధ్యవర్తి సారయ్యను ఏసిబి అధికారులు పట్టుకున్నారు. ఆ సంఘటన స్థలంలో ఏఈ రమేష్ ద్విచక్రవాహనం ఉండటం,ఇతర వివరాలు సమాచారం సరిపోలడంతో ఏఈ రమేష్ పై కుడా ఏసిబి అధికారులు కేసు నమోదు చేశారు. లంచం డిమాండ్ చేసిన ఏఈ రమేష్ ను ఏ-1 గా,లంచం తీసుకుంటుంగా చిక్కిన గుగులోత్ సారయ్యను ఏ-2 గా,పేర్కొంటూ కేసు నమోదు చేశారు. అదేవిధంగా భద్రత చర్యల రీత్యా బాధితుడి వివరాలను వెల్లడించడం లేదని ఏసిబి డిఎస్పీ సాంబయ్య పేర్కొన్నారు.



## కేటీపిపిలో ఆర్టిజన్ కార్మికులకు యూనిఫామ్ ల అందజేత

**గణపురం,ఫిబ్రవరి09 (ప్రజాజ్యోతి):** గణపురం మండలంలోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న అర్టిజన్ కార్మికులకు యూనిఫాంను కేటిపిపిసంస్థ సోమవారం అందజేశారు. కెటిపిపి యాజమాన్యం విద్యుత్ సంస్థ కాంట్రాక్టు కార్మికులుగా ఉన్న వారిని స్టాండింగ్ ఆర్డర్స్ ఆక్ట్ 1946 మరియు రూల్స్ 1953 టీజీ 217/2017 ద్వారా అర్టిజన్ కార్మికులు గా ఇండస్ట్రియల్ రిలేషన్స్ లో విలీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. విద్యుత్ శాఖ లో ఓ అండ్ యం కార్మికులకు ,అర్టిజన్ కార్మికులకు యూనిఫాం క్లాత్ ఇవ్వాలని కోరగా ఎట్టకేలకు 6 సంవత్సరాల కెటిపిపి లోని అర్టిజన్ కార్మికులకు అందించినందుకు జెన్ కో, కెటిపిపి యాజమాన్యంకు చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ కు కేటిపిపి ఆర్టిజన్ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు మామిండ్ల నాగరాజు, బొమ్మకంటి రాజేందర్, బీరెల్లి రాజు, రమేష్, ధర్మారావు, శీరాజ్, రవిందర్ వేణు, రమేష్, రాజు రాకేష్ నెల్సన్ మల్లయ్య, శ్యాం తదితరులు పాల్గొన్నారు.



## లింగ నిర్ధారణ వీర్యంతో పుట్టిన మేలు జాతి దూడల ప్రదర్శన


**- గర్భ కోశ వ్యాధుల చికిత్స శిబిరం**



**టేకుమట్ల ,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):** మండలంలోని పంగిడిపల్లి గ్రామంలో జిల్లా పశుగనశాఖ అభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో దూడల ప్రదర్శన ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా పశు సంవర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ మల్లేశ్వరి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగ నిర్ధారణ వీర్యమును రైతులందరూ వినియోగించుకోవాలని పాడి పశువులకు ఆడదూడలు మాత్రమే పుట్టుతాయని కృతిమ గర్భధారణను పాడి పశువులకు రైతులందరూ వినియోగించుకోవాలని అన్నారు. గోపాల మిత్ర సేవలను వినియోగిం చుకొని మీ ఇంటి వద్దనే ఎదుగు వచ్చిన పాడి పశువులకు కృత్రిమ గర్భాదారణ చేయించుకోవాలని కోరారు. అనంతరం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ కేంద్రాలు వెంకట్రావుపల్లి, టేకుమట్ల గ్రామాలలో ఉన్న పశు వైద్యశాలలో ఉన్న సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని గడ్డి వితనాలు సబ్సిడీలో ఉన్నాయని దీనిని రైతు సోదరులు వినియోగి ంచుకోవాలని వారు తెలిపారు. మేలు జాతి దూడలను పెంపొంది ంచుకుంటే అవి పాడి పశువులు అవుతాయని దీని ద్వారా రైతు సోదరులు లబ్ధి పొందవచ్చునని తెలిపారు. ఈ శిబిరానికి 68 దూడలు రాగా వీటికి లవణ మిశ్రమము , కాలుష్యం టానిక్ గర్భకోశ వ్యాధుల కు ఎదకు రాని 28 ,గర్భకోశ వ్యాధులు 12, కృతిమ గర్భధారణ 4 గేదెలకు చేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యనిర్వహణ అధికారి విరఘుబాబు, డాక్టర్ గోపాల కృష్ణమూర్తి, జి వెంకన్న, పశు వైద్యాధికారులు డాక్టర్ వివేక్, రాజబాబు, రాకేష్ శర్మ, పశు వైద్య సిబ్బంది డాక్టర్ శంకర్, శారద, గోపాల మిత్ర సూపర్వైజర్లు ప్రకాష్ రెడ్డి, ఐలుమల్లు, రాజేశ్వరరావు, మ్యకల కుమారస్వామి, అఫ్జల్, శ్రీనివాస్ పాడి రైతులు పాల్గొన్నారు.

## "లంబాడా బాషా లిపి".. ని అన్ని రాష్ట్రాలలో వాడకంలోకి తేవాలి..!

**-బాషా లిపి రైటర్ ధరవత్ సాంబయ్య**




**సంగెం,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):** భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో లంబాడ బాషా లిపి ని అన్ని రాష్ట్రాలలో వాడకంలోకి తేవాలని చింతలపల్లి గ్రామానికి చెందిన బాషా లిపి రైటర్ ధరావత్ సాంబయ్య అన్నారు. సోమవారం రోజున సాంబయ్య ఒక ప్రకటనలో మాటాడుతూ.. లంబాడా సోదరిసోదరమణులు మన బాషా లిపిని వాడుకొని ప్రపంచ వ్యాప్తంగా వాడకంలోకి తేవాలని కోరారు .

## ఆదివాసీ మహిళా ఇసుక సొసైటీలజిల్లా కమిటీ ఏక గ్రీవ ఎన్నిక

**వెంకటాపురం,ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :** ములుగు జిల్లా,వాజేడు,వెంకటాపురం మండలాల ఇసుక సొసైటిల సమావేశాన్ని సోమవారం మండలంలోని ముర్రవానిగూడెం గ్రామంలో ముర్రం. రామలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివాసీ ఇసుక సొసైటీ ములుగు జిల్లా అధ్యక్షులుగా ముర్రం రామ లక్ష్మి, ఉపాధ్యక్షులుగా కోరం సావిత్రి ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ముర్రం రామలక్ష్మి రెండు మండలాల సొసైటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ.. ప్రభుత్వం తెస్తున్న నూతన ఇసుక పాలసిలో ఆదివాసీ ఇసుక సొసైటీల అభిప్రాయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నో ఏళ్లుగా దోపిడీకి గురి అవుతున్నామని అన్నారు. కారుచౌకగా ఇసుకను తరలిస్తూ సొసైటీలకు చిల్లర వేస్తున్నారని మండిపడ్డారు. 2013లో నిర్ణయించిన 220 రూపాయలతో ఆదివాసీలకు అన్యాయం జరుగుతోందని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా క్యూబిక్ మీటర్ కి వెయ్యి రూపాయలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పట్టా ల్యాండ్స్ రద్దు చేయాలని వీటి వళ్ళ ఆదివాసీలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం తెచ్చే క్లస్టర్ విధానం సొసైటీ లకు నష్టం కలిగించే అవకాశం ఉందన్నారు. నూతన ఇసుక పాలసిలో సొసైటిల ప్రాధాన్యత పెంచాలని పేర్కొన్నారు. పెసా చట్టాన్ని ఉల్లంఘించేలా ప్రభుత్వ విధానం ఉంటే ఉపేక్షించ బోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రెండు మండలాల ఇసుక సొసైటిల సభ్యులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 20న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

**-ధాన్యం బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి**

**-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి జెవి చలపతిరావు.**



**కొత్తగూడ ,ఫిబ్రవరి09 (ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరుగారింట్లో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 20వ తేదీన జరగబోయే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ పాకాల కొత్తగూడా మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు అనంతరం పార్టీ కార్యాలయం ముందు యాదగిరి యుగంధర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సదస్సులో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి జేవి చలపతిరావు గారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సన్న వడ్లకు బోనసులు ఇస్తామని ప్రకటించి వడ్ల కల్లాలు అయిపోయి రెండు నెలలు కావస్తున్న ఇప్పటివరకు రైతుల ఖాతాలలోకి బోనస్ డబ్బులు పడలేదని ఇది రైతులను మోసం చేయడమే అవుతుం దని అన్నారు అంతేకాకుండా ఆరు గ్యారెంటీ ల పేరుతో నిరుద్యోగ భృతి ఉద్యోగ భద్రత పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఆత్మీయ భరోసా రైతు భరోసా వంటి పథకాలను ప్రకటించి వాటి అమలుకు ఏమాత్రం ముందడుగు వేయడం లేదు. ప్రచారంలోనే ఉన్నాయి తప్ప ఏ ఒక్క పథకం కూడా అమలులో లేనటువంటిది వాస్తవం. రైతు భరోసా వచ్చిందంటూ ప్రచారం చేసే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సీజన్లో ఒక ఎకరం ఉన్న రైతులకు తప్ప మిగిలిన రైతులకు రైతు భరోసా పడలేం లేదు మళ్లీ అప్లికేషన్ పెట్టుకోవాలని కొరివి పెట్టి ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నది. గ్రామ సభల పేరుతో ప్రచారం చేసి చాటలో తవుడు పోసి కుక్కలు నెగపెట్టినట్టుగా ఈరోజు గ్రామాలలో ఘర్షణ వాతావరణం నెలకొల్పి తద్వారా ఎన్నికల లబ్ధి పొందటానికి కూడా పూనుకున్నది. ఈ తరుణంలోనే సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20వ తేదీన ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని ఈ యొక్క కార్యక్రమానికి ప్రజానీకం అంతా హైదరాబాద్ వచ్చి ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్య దర్శి గౌని ఐలయ్య రాష్ట్ర నాయకులు, బండారి ఐలయ్య, మోకాల మురళీ కృష్ణ, జిల్లా నాయకులు గుజ్జ దేవేం దర్, శివారపు శ్రీధర్, ఉకే పద్మక్క ,నరసక్క, పుల్లన్న, గజ్జి లింగన్న, తిరుపతమ్మ, సమ్మక్క, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనగిరి మధు, పివైఎల్ నాయకులు భరత్, రాకేష్, రాజమల్లు, ఈసం రామస్వామి, రాయుడు, పిట్టల దేవేందర్, కల్తీ వెంకన్న, నాగేష్, పార్టీ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఇసుక క్వారీలు

**-క్వారీలకు డిఎల్ఎస్సి నిర్వహించకుండా అనుమతులు**

**-పట్టాభూముల పేరుతో భారీ అక్రమాలు**

**-దలారి వ్యవస్థను నిర్మూలించాలి**

**-జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి**

**వెంకటాపురం,ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి) :**



ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఇసుక క్వారీలు నిర్వహణ జరుగుతుందని గోండ్వా నా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ఆరోపించారు. సోమవారం ఆ సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు పూనెం ప్రతాప్ అధ్యక్షతన వెంకటాపురం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పూనెం సాయి పాల్గొని మాట్లాడారు. .పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన,ఏటూరు నాగారం ఐటీడీఏ పరిధిలోని వెంకటాపురం మండలంలో వివిధ ఆదివాసి గ్రామాల్లో ఇసుక క్వారీలు ఫైలు చేస్తూ డిఎల్ఎస్సి నిర్వహించకుండా ఇసుక ర్యాంపుల కార్య నిర్వహణలు జరుపుతు న్నారని ఆరోపించారు .సంబంధిత అధికారులు సైతం ఏజెన్సీ ప్రాంత చట్టాలను పాతర వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ఇసుక సొసైటీల పేరుతో గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని,పట్టా భూముల క్వారీలకు ఎటువంటి సర్వేలు నిర్వహించకుండా అనుమతులు ఇస్తున్నారని ఇది రాజ్యాంగాన్ని కూని చేయటమేనని అన్నారు. ఇది కేవలం గిరిజన అభివృద్ధినీ అడ్డుకోవడానికి తావిస్తుందని వాపోయారు. ఇకనైనా ప్రభుత్వం అధికారులు వెంటనే డిఎల్ఎస్సి నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఏటూర్ నాగారం ఐటిడిఏ వ్యాప్తంగా పట్టా భూముల పేర్లతో అక్రమంగా ఇసుక క్వారీలకు అనుమతులు ఇస్తున్నారని,ఇప్పటివరకు పట్టా భూముల్లో ఇసుక మేటలను తొగించి ఎంత భూమి సాగు చేశారని ప్రభుత్వాన్ని అడిగారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు అందవలసిన ఫలాలు గిరిజనేతరుల చేతులకు వెళ్తున్నాయని,ఇసుక ర్యాంపులో బినామీ వ్యవస్థను నిర్మూలించే విధంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ యువత నరేష్,చంటి,రవి తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ.



**మహాముత్తారం,ఫిబ్రవరి09(ప్రజాజ్యోతి):**

మండలంలోని ములుగుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్ట్రీట్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో పోలారం,అంకుశాపూర్ గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు సైకిల్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్ట్రీట్ సోషల్ సర్వీస్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆరుగురు విద్యార్థులకు సైకిల్ అందజేయడం అభినందనీయమని అన్నారు. కరోనా సమయంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి స్ట్రీట్ సోషల్ సర్వీస్ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సేవ చేసే చేతులు మిన్న అన్న మదర్ తెరిసా కలలను నిజం చేసే విధంగా హైదరాబాద్ కు చెందిన స్ట్రీట్ సోషల్ సర్వీసెస్ ఉపాధ్యక్షులు ముంజేశ్వరి కళ్యాణ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సైకిల్ ధరలో సగం ఖర్చు భరించి సైకిల్లు అందయడానికి ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బడుగు బలహీన వర్గాల పిల్లలకు మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్ అనిల్ నాయక్ సకరం నాయక్ కామిడి సతీష్ రెడ్డి, చంద్రకళ, పెనుకుల యాదగిరి, జీ. సుధాకర్ రెడ్డి ,వెంకటేష్,కుమార్ పాల్గొన్నారు.

# దళిత మహిళా ఉద్యోగిపై వివక్ష చూపుతున్న విచారణ అధికారులు

**-సిడిపిఓ ఆత్మహత్యాయత్నంపై నిజాలను దాస్తున్న వైనం**

**-డి.డబ్ల్యుఓ,సూపర్వైజర్ ను వెంటనే సస్పెండ్ చేయాలి**



**వెంకటాపురం,ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా,వెంకటాపురం మం డల కేంద్రంలో సోమవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్య ంలో నిర్వహించినటువంటి సమావేశంలో వెంకటాపురం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తోకల శివ పాల్గొని మాట్లాడుతూ.. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి వెంకటాపురం సిడిపిఓ జి. ధనలక్ష్మి డి. డబ్ల్యు. ఓ,సూపర్వైజర్,కొంతమంది అంగన్వాడీ టీచర్ల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నం చేసుకున్న విషయంపై జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశిస్తే విచారణ నిమిత్తం వచ్చిన జిల్లా తాధికారులు గుట్టు చప్పుడు కాకుండా వాళ్లకి నచ్చిన వారితో సమావేశం ఏర్పాటు చేసుకొని నిజాలను దాచిపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ వివాదంపై కలెక్టర్ క్షేత్రస్థాయిలో విచారణ జరిపించాలని,సిడిపిఓను మానసికంగా వేధించిన ఉద్యోగులను వెంటనే విధుల నుండి తొలగించాలని కోరారు. దళిత మహిళ ఉద్యోగి సిడిపిఓ ధనలక్ష్మికి న్యాయం జరగకపోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు చేపడతామని తెలియజేశారు. ఎమ్మెస్పి మండల అధ్యక్షులు యాసం మహేష్, కోగిల ఆనంద్, వంశీ,కళ్యాణ్,సీనియర్ నాయకులు కోగిల మల్లికార్జున్ పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలి

**-కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామ్ చందర్**

**-ముగిసిన రాష్ట్ర స్థాయి సీనియర్ పురుషుల సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలు**

**-విజేతగా నిలిచిన హైదరాబాద్ జట్టు**




**ఐనవోలు ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి ) :**

సాఫ్ట్బాల్ జాతీయ స్థాయి పోటీల్లో రాణించి తెలంగాణ రాష్ట్ర ఔన్నత్యాన్ని ఇనుమడింపజేయాలని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచందర్ కోరారు. వరంగల్ నగర శివారులోని బొల్లి కుంటలో గల వాగ్దేవి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ క్రీడా మైదానంలో హనుమకొండ సాఫ్ట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీల ముగింపు కార్యక్రమం ఆదివారం రాత్రి జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ పి సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కె రామ్ చందర్ పాల్గొని మాట్లాడారు... క్రీడాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ క్రీడాభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సాఫ్ట్బాల్ క్రీడాభివృద్ధి కోసం తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. ఉమ్మడి వరంగల్ సాఫ్ట్బాల్ అసోసియేషన్ తరపున ఇచ్చిన వినతి పత్రాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అంతకుముందు తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ పి. సాంబశివరావు, ఆల్ ఇండియా సాఫ్ట్బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ శోభన్ బాబు మాట్లాడుతూ... వరంగల్ జిల్లా కేంద్రంలో త్వరలోనే జాతీయస్థాయి పోటీలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. హనుమకొండ జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ తాబేటి రాజేందర్, ఉపాధ్యక్షులు పెరుమాండ్ల సాంబమూర్తి మాట్లాడుతూ... ఈ టోర్నమెంట్ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ పోటీల్లో హైదరాబాదు జట్టు విజేతగా నిలిచిందని తెలిపారు. రెండవ మూడవ స్థానంలో మెదక్, రంగారెడ్డి జట్లు నిలిచాయని తెలిపారు. అనంతరం విజేతలకు ట్రోఫీలను, ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన బ్యాట్స్మెన్ ఫీల్డర్ విభాగాలకు ప్రత్యేక బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె రామచందర్ ను , డాక్టర్ పి. సాంబశివరావు ను, శోభన్ బాబును శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాఫ్ట్బాల్ అసోసియేషన్ సెక్రెటరీ నవీన్, ఉపాధ్యక్షులు అభిషేక్ గౌడ్, ఇండియన్ కోచ్ కృష్ణ, కేఎంసి సూపరింటెంట్ ప్రమోద్ కుమార్, వరంగల్ జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ పూజారి అశోక్ బాబు, భూపాల్ పల్లి సెక్రటరీ అభినవ్ వినయ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు, సీనియర్ క్రీడాకారులు రాజేశ్వర్, నాగరాజు, సుమలత, వినయ్, మధు, సృజన, రవి, శశాంక్, ప్రశాంత్, భగత్, లక్ష్మీపతి, నరేష్, అర్జున్, సుష్మ, వెన్నెల తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి కాలేజ్ డాక్టర్ ప్రకాష్ ,మరియు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుపతిరావు, మరియు కాలేజ్ స్టాఫ్ సునీల్ రెడ్డి అజయ్ రెడ్డి పసునూరి ప్రవీణ్ (టోనీ) లక్ష్మీపతి రవీందర్ యాసిన్ తదితరులు పాల్గొనడం జరిగింది.